జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 8 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 6



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల మిగతా 6 లో...




# ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం

- క్షేత్ర స్థాయిలోని ప్రతి సమస్యను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తాం
- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత
- ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలి

## జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీ దేవసేన

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన తెలిపారు.ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి ప్రధాన సమస్యలు గుర్తించలేదని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజలు, ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా తెలుసుకోవడమే ఎన్నికల సంఘం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు మిగతా 2 లో...

# ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియ మరో 5 రోజుల్లో పూర్తి




- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- మ్యాపింగ్ లేని, అనామలీస్ ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ
- నోటీసు జారీ చేసిన 7 రోజుల అనంతరం నిబంధనల ప్రకారం విచారణ
- హియరింగ్ అనంతరం డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు
- ఎస్ఐఆర్ పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

2 లో...

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుసూదన్ సభ్యత్వం రద్దు చేయాలి

- డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌పై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను,రాజ్యాంగ విలువలను అవమానించడమేనని అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా ఉన్న స్పీకర్ పదవిని ప్రతి ప్రజాప్రతినిధి గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన శిక్షణ ఇదేనా మిగతా 2 లో...

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే... అక్రమ అరెస్టులా.?

- హామీలు విస్మరించిన ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం
- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**బోనకల్, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తున్న భారత రాష్ట్ర సమితి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులను అసెంబ్లీకి రాకుండా అక్రమంగా అరెస్టు చేయించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టువంటిదని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు తీవ్రంగా మండిపడ్డారు. ఈ చర్యలను నిరసిస్తూ సోమవారం మిగతా 2 లో...

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుసూదన్ సభ్యత్వం రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

అని నూతి సత్యనారాయణ గౌడ్ ప్రశ్నించారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న తాతా మధుసూదన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమాజం హర్షించదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అనుచిత భాషకు బ్రాండ్ అంబాసిడర్‌గా తాతా మధుసూదన్ వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ,ఆయన శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తాతా మధుసూదన్ వ్యాఖ్యలు దళిత సమాజాన్ని కూడా తీవ్రంగా బాధించాయని నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు.దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరిని అవలంబించిందని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పదవుల గౌరవం దెబ్బతింటుందని, తాతా మధుసూదన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ప్రజావాణిలో ఎంపీవో కృష్ణకు బీఆర్ఎస్ నేతల వినతి




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలను అందించాలని ఎర్రుపాలెం మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎర్రుపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీవో కృష్ణకు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించిందని, అయితే ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు.హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రంలో ప్రధానంగా ఆడబిడ్డలకు మహాలక్ష్మి  పథకం కింద నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం,స్కూటీ అందించాలని, రైతులకు ప్రతి పంటకు రైతుభరోసా, పంటలకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని కోరారు. విద్యార్థులకు విద్యాభరోసా కల్పించడంతో పాటు పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లించాలని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు పెంచిన రూ.4 వేల పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12వేల ఆర్థిక సహాయం అందించాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, విద్యార్థి, యువజన, రైతు వర్గాలకు ఇచ్చిన డిక్లరేషన్లలోని హామీలన్నింటినీ అమలు చేయాలని కోరారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని, ప్రభుత్వ హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత,మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్  గూడూరు రమణారెడ్డి,మాజీ ఎంపీటీసీ కుడుముల మల్లికార్జున రెడ్డి,నాయకులు బొర్ర నరసింహారావు, యరమల కృష్ణారెడ్డి, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, గద్దల శ్రీనివాసరావు,కుక్కల అఖిల్, అశోక్, వెంకటరెడ్డి, పొదిల శివరాజ్, గుమ్మా శ్రీను,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

ఎప్పుడైనా తనను సంప్రదించి సమస్యలను తెలియజేయవచ్చని, చిన్న సమస్య అయినప్పటికీ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అర్హత లేని ఓటర్లను తొలగించడంతో పాటు, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ధృవపత్రాల్లో అవసరమైన ధృవ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, అధికారులు తమ స్థాయిలో ధృవ పత్రం సమర్పణ నుంచి మినహాయింపు ఇవ్వలేరని పేర్కొన్నారు.వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు, పేర్లలో అక్షర దోషాలు, ఇతర చిన్నపాటి క్లరికల్ తప్పిదాలను స్వీయ ప్రకటన ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు.మిగిలిన అంశాల్లో ఎన్నికల సంఘం సూచించిన ధృవ పత్రాల్లో ఒకదాన్ని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన ధృవ పత్రాలపై రాజకీయ పార్టీలు అవగాహన కల్పించి, విచారణకు హాజరయ్యే సమయానికి సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకునేలా సహకరించాలని కోరారు. రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అందరితో సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొత్తం 12 లక్షల 43 వేల 781 మంది ఓటర్లు ఉన్నారని,ఇప్పటి వరకు ఒక లక్ష 75 వేల 858 మంది ఓటర్లకు నోటీసులు జెనరేట్ కాగా, ఒక లక్ష 36 వేల 787 నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 17 వేల 555 విచారణలు నిర్వహించామని తెలిపారు.ఎన్నికల సంఘం అనుమతించిన ధృవ పత్రాలపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన ధృవ పత్రాలు లేని ఓటర్లకు సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు ఉన్నప్పటికీ మ్యాపింగ్‌లో సమస్యలు ఉంటే విచారణ సమయంలో పరిశీలించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.పేర్లలో తప్పులు, ఇతర క్లరికల్ పొరపాట్లు, వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు వంటి అంశాలను బీఎల్ఓకు స్వీయ ప్రకటన సమర్పించడం ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడైనా ఉద్దేశపూర్వకంగా అవకతవకలకు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటివరకు సహకరిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఎస్ఐఆర్‌పై మరో సారి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని, అవసరమైన ధృవ పత్రాలు లేని వారికి సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు వీలైనంత సహకారం అందిస్తామని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం నుంచే జిల్లా కలెక్టర్ ప్రజలకు, రాజకీయ పార్టీలకు మంచి అవగాహన కల్పించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.ఓసీ వర్గానికి చెందిన కొంత మంది ఓటర్లు తమ ధృవ పత్రాలు సమర్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా సమస్యలు లేవని, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే కొన్ని సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. జన్మ తేదీ ఆధారంగా తల్లిదండ్రుల ధృవ పత్రాలు సమర్పించాలని కోరుతున్న సందర్భాల్లో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు,సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్.ప్రకాష్, టిడిపి పార్టీ ప్రతినిధి సిహెచ్.రాజరాజేశ్వరి, బిజెపి పార్టీ ప్రతినిధి వి.రాజేష్,బీఆర్ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా.?

(మొదటి పేజీ తరువాయి...)

బోనకల్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకు అసెంబ్లీలో ప్రజల గొంతుకగా నిలిచే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచివేయవచ్చని ప్రభుత్వం భావిస్తే అది వారి భ్రమ మాత్రమేనని, ప్రజల తరపున తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా విస్మరిస్తోందని కమల్‌రాజు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? రైతు భరోసా పరిస్థితి ఏమిటి? యువతకు ప్రకటించిన ఉద్యోగాల మాట ఏమైంది? మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ అమలవుతున్నాయి? పేదలకు ఇళ్ల హామీ ఏమైంది? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ, తమ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై అరెస్టులు, నిర్బంధాలు ప్రయోగించడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చాలని చూస్తున్నారని విమర్శించారు. హామీలు అమలు చేయాలని అడిగితే అరెస్టులు చేస్తారా? ప్రజల సమస్యలను సభలో ప్రస్తావిస్తే గొంతు నొక్కుతారా? అని నిలదీశారు. అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, హామీల నుంచి తప్పించుకోవడానికి ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పక తప్పదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రశ్నించడం సహజమని, ప్రశ్నించే హక్కును హరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలపై ఎన్ని అక్రమ కేసులు, అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఆపేది లేదని లింగాల కమల్‌రాజు తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మాజీ జెడ్పిటిసి, ఉపసర్పంచ్ బానోత్ కొండ, బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పార ప్రసాద్, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్, గుండపనేని సుధాకర్‌రావు, బంధం నాగేశ్వరరావు, ఎస్సీ విభాగం నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, వెంగళ కనకయ్య, కంచర్ల అచ్చయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియ మరో 5 రోజుల్లో పూర్తి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**

ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు.రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్, జారీ,విచారణలు, డేటా నమోదు తదితర అంశాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి,జనరేట్ చేసిన నోటీసులు,ఓటర్లకు నోటీసుల జారీ,నిర్వహించిన




విచారణల వివరాలను సమీక్షించి,అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని,జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన 1.75 లక్షల ఓటర్లకు సంబంధించి ఇప్పటివరకు 1.40 లక్షల నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మిగిలిన నోటీసుల జనరేషన్, సంబంధిత ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను మరో ఐదు రోజుల్లో పూర్తి చేస్తామని,ఇప్పటి వరకు సుమారు 20 వేల విచారణలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎటువంటి మ్యాపింగ్ లేని ఓటర్లు, అనామలీస్ ఉన్న ఓటర్లకు సంబంధించి నోటీసులు తప్పనిసరిగా జనరేట్ చేసి,సంబంధిత ఓటర్లకు జారీ చేస్తున్నట్లు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నోటీసు జారీ చేసిన అనంతరం కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండేలా చూసి విచారణ నిర్వహిస్తున్నట్లు, విచారణ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊకే శిరీష హత్యకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలి

- మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి




**సత్తుపల్లి సెప్టెంబర్07(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఐద్వా సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గిరిజన యువతి నర్స్ ఊకే శిరీష హత్యకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వద్ద నుండి బస్టాండ్ చౌరస్తాలో సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా చెరుకు రత్నకుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు శీలం కరుణలు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెంకు చెందిన 21 ఏళ్ల నర్సు ఊకే శిరీష హైదరాబాద్ తుక్కుగూడలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. పేద కుటుంబం నుంచి వచ్చి చదువుకుని నర్సుగా ఉద్యోగం సాధించి కుటుంబానికి అండగా నిలవాలనుకున్న శిరీష దారుణ ఘటనకు బలైంది.పోలీసుల దర్యాప్తులో బీహార్‌కు చెందిన ఎండీ సనావుల్లా ఖాన్ ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించి, ఆమె ప్రతిఘటించడంతో గొంతు నులిమి హత్య చేసినట్లు వెల్లడైనట్టు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ ఘటనను కేవలం ఒక క్రైమ్ కేసుగా చూడకుండా, ఉద్యోగాల కోసం నగరాలకు వచ్చే మహిళల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని పూర్ణిమా మాచర్ల భారతి కోరారు. మహిళా హాస్టళ్లు, ప్రైవేట్ ఆసుపత్రులు, పరిశ్రమలు, విద్యాసంస్థల్లో సీసీటీవీలు, భద్రతా సిబ్బంది, అత్యవసర స్పందన వ్యవస్థలను తప్పనిసరి చేయాలని సూచించారు.మహిళలు రాత్రివేళ బయటకు రావడం లేదా ఒంటరిగా జీవించడం నేరానికి కారణం కాదని, నేరానికి పాల్పడిన వ్యక్తినే బాధ్యుడిగా చూడాలని పేర్కొన్నారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవడంతో పాటు, కేసును వేగంగా దర్యాప్తు చేసి నేరం రుజువైతే కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆడపిల్లలకు జాగ్రత్తగా ఉండు' అని చెప్పడం మాత్రమే కాదు నీకు ఏం జరిగినా మేమున్నాం' అనే భద్రతా వాతావరణాన్ని సమాజం కల్పించాలి. శిరీష మరణం సామాజిక మార్పుకు నాంది కావాలి. అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు చెరుకు రత్నకుమారి,పుష్పవల్లి,రజిని, సుబ్బలక్ష్మి ,కరుణ,ప్రభ,మరియు కళాశాల సిబ్బంది కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు,

## హౌస్ అరెస్టులతో ప్రజాస్వామ్య గొంతుకను అనచలేరు

- గుత్తా వంశీ బిజెపి మండల అధ్యక్షులు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** మండలం చలో అసెంబ్లీ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు నారపునేని రామచంద్రరావు పిలుపుమేరకు హైదరాబాద్ బయలు దేరుతున్న రఘునాథపాలెం మండల అధ్యక్షులు గుత్తా వంశీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేతినేని రవి మండల యువ నాయకులు కేతినేని జీవన్ కుమార్ను ముందస్తుగా అరెస్టు చేయటం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సిగ్గుచేటు తెలంగాణలో ప్రజాస్వామ్య నిరసనలను హౌస్ అరెస్టులు ముందస్తు నిర్బంధాలపై అణచి వేయడం సరికాదని భారతీయ జనతా పార్టీ చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనకుండా బీజేపీ బీజేవైఎం నాయకు లు కార్యకర్తలను సోమవారం ఉదయం వారి ఇళ్ల వద్ద పోలీసులు అదుపు లోకి తీసుకోవడాన్ని రఘునాథపాలెం మండల బిజెపి అధ్యక్షులు గుత్తా వంశీ తీవ్రంగా ఖండించారు రాష్ట్రవ్యాప్తంగా ముందు స్తుగా అదుపులోకి తీసుకున్న బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలను ప్రభుత్వం వెంటనే ఎలాంటి చర్చలు లేకుండా విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల బకాయిలు 22ఏ సహా ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రతిపక్ష హక్కు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య బాధ్యత కూడా అని పేర్కొన్నారు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తుందని తెలంగాణ రాష్ట్రంలో ముందస్తు నిర్బంధాలపై కూడా ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు ప్రజల గొంతును అరెస్టులతో అనచి వేయలేరని ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం గౌరవించాలని బిజెపి రఘునాథపాలెం మండల అధ్యక్షులు గుత్తా వంశీ స్పష్టం చేశారు.

## మట్టి తరలింపు పై కలెక్టర్ సీరియస్

- క్షేత్ర స్థాయిలో మైనింగ్, రెవిన్యూ అధికారుల విచారణ
- మట్టి తీస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి:**ప్రభుత్వ భుములలో అక్రమంగా మట్టి తరలింపు పై ఎట్టకేలకు అధికార యంత్రాంగం కదిలింది. మండలం లోని అప్పలనరసింహాపురం లో అక్రమంగా మట్టి తరలింపు పై జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యారని సమాచారం. స్పందించిన కలెక్టర్ విచారణ కు ఆదేశించారు. ఈ మేరకు మైనింగ్, ధైవిన్యూ అధికారులు సోమవారం అప్పలనరసింహాపురం లో మట్టి తీసిన గుట్టలను పరిశీలించారు. సర్వే నెంబర్ 342 లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఉన్న గుట్టలను ఎంత మేరకు తవ్వారు. ఎంత విస్తీరణం లో మట్టి ని తరలించారు. అనే విషయాల పై కొలతలు . తీసుకున్నారు. మట్టి ఎక్కడికి తరలించారు. అనే విషయాలను సానికులను అడిగి పంచనామా నిర్వహించారు. భారీ ఎత్తున మట్టి తరలింపు ను గుర్తించారు. ఈ మేరకు మైనింగ్ రాయల్టీ ఇన్సెపెక్టర్ నాగరాజు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు లు గుట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...అప్పలనరసింహాపురం ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి ని తరలించిన విషయం పై కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామన్నారు. మట్టి తరలింపు ను గుర్తించినట్లు తెలిపారు. నివేదిక ను జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు తెలిపారు. గుట్టపై మట్టి తవ్వకాలకు యంత్రాలు వస్తే వాటిని సీజ్ చేయటంతో పాటు, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## యస్.బి.ఐ.టి. లో ప్రారంభమైన 18 రోజుల టెస్ట్ ఇంజినీర్ శిక్షణా తరగతులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ కాగ్నిజెంట్ ఫౌండేషన్, ఐ.సి.టి అకాడమీ సంయుక్తంగా నిర్వహించే 18 రోజుల టెస్ట్ ఇంజినీర్ శిక్షణా తరగతులు సోమవారం ఘనంగా ప్రారంభమైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) లో భాగంగా తమ కళాశాలలో ఎంపికచేసిన విద్యార్థినులకు టెస్ట్ ఇంజినీర్ శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ తరగతులు సోమవారం నుండి 18 రోజుల పాటు జరుగుతాయి అని ఒక ప్రకటనలో తెలియజేశారు.టెస్ట్ ఇంజినీర్ శిక్షణ లో విద్యార్థినిలకు ఆటోమేటెడ్ టెస్టింగ్, మాన్యువల్ టెస్టింగ్,సెలీనియం వంటి ఆధునిక అంశాలపై పూర్తి అవగాహన కల్పిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా జి . ధాత్రి తెలిపారు. టెక్ ఫర్ ఆల్ ఫేజ్ త్రీ లో భాగంగా తమ కళాశాలని ఎంపిక చేసి తమ విద్యార్థినులకు ఉచితంగా శిక్షణను అందిస్తున్న ఐ.సి టి అకాడమీ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.కళాశాల లో ఎంపిక చేసిన 65 మంది విద్యార్థినులు ఈ శిక్షణలో పాల్గొంటారని, శిక్షణ అనంతరం కాగ్నిజెంట్ ఫౌండేషన్




నుండి సర్టిఫికెట్ అందుకుంటారని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. తమ కళాశాలలో అకడమిక్స్ తో పాటు ఉద్యోగాలకు సిద్ధం చేసే శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తద్వారా గ్రాడ్యుయేషన్ అనంతరం ఉద్యోగానికి అన్ని విధాల తమ విద్యార్థినులకు అవకాశాలను అందించుకునేలా తయారు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.సి. టి. డి. జీ. ఏం. ఎన్.అమర్నాథ్, ఫీల్డ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బూర దినేష్‌తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా యన్. సవిత, డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్ ను అవమానించిన తాతా మదుపై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగ రాజు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి:** అసెంబ్లీ గేటు వద్ద దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ ను దూషించించిన తాతా మధుపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి కొండపల్లి లో ఆయన మాట్లాడుతూ . ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. మొదటి నుంచి తాతా మధుకి దళితుఉలంటే గిట్టరని ఆ వర్గాన్ని తక్కువ చేసి మాట్లాడతారని ఆరోపించారు. వెంటనే యావత్ దళిత జాతికి తాతా మధు క్షమాపణ చెప్పాలని లేదంటే ఆయన ఇంటిని ముట్టడిస్తామన్నారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి జైలుకి పంపాలని నాగరాజు డిమాండ్ చేశారు. దళితుల రాజకీయాల్లో హుందాగా వ్యవహారించాలే గాని వీధి గూండాలా వ్యవహారిచడం ఏంటని ఆయన ప్రశ్నించారు.

## తాతా మధు వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలు పెట్టు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** అసెంబ్లీలో తాత మధు తన పార్టీ అయినా భారత రాష్ట్ర సమితి పెత్తందారి పోకడలను మరొక్కసారిబయటపెట్టార నీ వారు అధికారంలో ఉన్నప్పుడు ఒక దళిత నాయకుడైన భట్టి విక్రమా ర్క శాసనసభలో కాంగ్రెస్ నాయకుడిగా తమను ప్రశ్నిస్తున్న విధానాన్ని జీర్ణించుకోలేక సంతలో పశువుల్ని ఉన్నట్టు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొని దళితుడైన భట్టికి సీఎల్పీ నాయకుడి ప్రతిపక్ష హోదాను లేకుండా చేశారు ఇదేవిధంగా అదే రాచరికపు దొర తాబేదారులైన తాత మధు అసెంబ్లీ స్పీకర్ అయిన ఒక దళితుడి స్పీకర్ హోదాను అవమానించే విధంగా అసభ్యకరమైన పదజాలాన్ని ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీ ఆవరణలోని మాట్లాడటం టిఆర్ఎస్ బూర్జువ మనస్తత్వానికి పరాకాష్ట అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిళ్ళ పార్టీ బాబురావు విమర్శించారు.ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష బి ఆర్ ఎస్ ఒకే తాను ముక్కలు. ఉత్తరాఖండ్లో కర్గే పాల్గొన్న సభా వేదికను శుద్ధిచేసిన వైనం మరువకముందే ఆ పార్టీని అంటకాగే టిఆర్ఎస్ నేత తాత మధు నేటి అసెంబ్లీ వ్యాఖ్యలు ఆ పార్టీల యొక్క పెత్తందారీ పోకడలను సూచిస్తున్నాయని విమర్శించారు. అసెంబ్లీలో తాత మధు వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని తక్షణమే ఆయన సభ్యత్వాన్ని తొలగించి ఆయనపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## యంఆర్సీ కి చేరిన శానిటరీ ఫ్యాడ్స్, షూ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి :**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించే షూ, శానిటరీ ప్యాడ్స్ మండల విద్యావనరుల కేంద్రం కు సోమవారం చేరుకున్నాయి. మండలంలోని 58 ప్రభుత్వ పాఠశాల లోని 2,920 మంది విద్యార్థులకు అందించేందుకు షూ 17,430 యంఈవో కారాల్యయం లో ఉంచారు. అదే విధంగా బాలికలకు శానిటరీ ఫ్యాడ్స్ అందించనున్నారు. మండల విద్యాశాఖాధికారి చలపతిరావు సమక్షంలో మెటిరియల్ ను స్వాధీనం చేసుకున్నారు. యంఈవో కార్యాలయంలో పేరుకపోతున్న మెటిరియల్...

విద్యార్థులకు పంపిణీ చేసేందుకు వచ్చిన మెటిరియల్ ను పలుపాఠశాలల ఉపాధ్యాయులు తీసుకపోకుండా నిర్లక్ష్యం చేయటంతో కార్యాలయంలో నిండా గుట్టలుగా పడి ఉన్నాయి. వస్త్రాలు, దుప్పట్లు, శానిటరీ ఫ్యాడ్స్ తీసుకపోకుండా నిర్లక్ష్యంగా ఉన్న వారి పై పలువురు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# టీబీ పేషెంట్లకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రతి టీబీ పేషెంట్‌కు పోషకాహార కిట్లు అందేలా రెడ్‌క్రాస్, సత్యసాయి సొసైటీలు ముందుకు రావాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలోని ప్రతి టీబీ పేషెంట్‌కు ఆరు నెలలకు క్రమం తప్పకుండా పోషకాహారం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిక్షయ్ కార్యక్రమం క్రింద టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సుమారు 3,000 మంది టీబీ పేషెంట్లు ఉన్నారని, ప్రతి పేషెంట్‌కు ఆరు నెలలకు సరిపడా పోషకాహారం అందేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీతో పాటు సత్యసాయి సొసైటీ, ఇతర స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రతి టీబీ పేషెంట్‌కు న్యూట్రిషన్ కిట్లు అందేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎక్కువ మంది దాతలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గతంలో సుమారు 12 వేల న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశామని, ప్రస్తుతం కిట్ల పంపిణీ సంఖ్య తగ్గిందని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,సత్యసాయి సొసైటీలు ఈ అంశంపై సమీక్ష నిర్వహించి,జిల్లాలోని ప్రతి టీబీ పేషెంట్‌కు నిరంతరం పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ క్షయ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవడానికి మందులతో పాటు మంచి పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నిక్షయ్ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.న్యూట్రిషన్ కిట్లలో పల్లీలు, 1.5 కిలోల పప్పు, 1 కిలో బియ్యం, పావు కిలో వంట నూనె ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అధికారులు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం చదువుకు అడ్డుకాకూడదు

- ముగ్గురు ప్రతిభావంతులకు రూ.3.15 లక్షల ఆర్థిక సాయం
- స్ఫూర్తి ఫౌండేషన్ సేవలను అభినందించిన కలెక్టర్ దివాకర



**కల్లూరు, సెప్టెంబర్ 07: ప్రజా జ్యోతి** పేదరికం కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కలగకూడదని జిల్లా కలెక్టర్ టి. ఎస్. దివాకర అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతిభావంతులను గుర్తించి వారికి అండగా నిలుస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసీ ఖమ్మం కార్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3,15,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. కలెక్టర్ టి.ఎస్. దివాకర, జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మేకల వీరస్వామి, సురక్ష ఆసుపత్రి నిర్వాహకులు శీలం నాగేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్య ప్రధాన మార్గం అన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో చదివి ప్రతిష్టాత్మక ఐఐటి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులను అభినందించారు. పూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీవ్యాల్ అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా సహాయం అందించిన ఫౌండేషన్ నిర్వాహకులు, దాతలు, కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, షేక్ ముజీమ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు శ్రీనివాస్ అరెస్ట్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో హోమ్ మంత్రి పదవి ని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ నుండి తొలగించి ప్రత్యేకంగా నియమించాలని అసెంబ్లీ ముట్టడికి వెళుతుండగా స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం కు వెళ్లకుండా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాసు ను నేలకొండపల్లి పోలీస్ లు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ ను ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించండి. పసుమర్తి శ్రీనివాస్ వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేసారు.

## ప్రజావాణికి స్పందన కరువు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి:**మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి స్పందన కరువైంది. మండలం లోని అధికార యంత్రాంగం అంతా ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వేచి చూసిన అర్జీదారులు కానరావటం లేదు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఖాళీగా ఉన్న ఆధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ నాయకులు రాయపూడి నారాయణరావు దరఖాస్తును అందించారు. అదే విధంగా చెరువుమాధారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే రైతు తన పొలం హద్దులు చూపాలని అర్జీ ని అందించారు. కేవలం ఈ రెండు దరఖాస్తులు మాత్రమే ప్రజావాణిలో అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం. యర్రయ్య, తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల విద్యాశాఖాధికారి . బీ, చలపతిరావు, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ తాతా మధు పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** :అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ అనుచిత వ్యాఖ్యలు చేయటం పై స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఫిర్యాదు చేశారు. వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జెర్రిపోతుల అంజని,యడవల్లి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, రేగూరి హనుమంతరావు, సోమనబోయిన సాయినవీన్, కడియాల నరేష్, గొలుసు పవన్, మారగాని గోవర్ధన్, యడవల్లి అనిల్, నరేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సారు మాకు.... సివిక్స్ సార్ కావాలి

- కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆందోళన



**వేంసూరు సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి** వేంసూర్ మండల పరిధిలోని కందుకూరు బండి సోమకాంతం జూనియర్ ప్రభుత్వ కళాశాలలో సివిక్స్ అధ్యాపకుడిని నియమించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు సోమవారం ఆందోళనకు దిగారు. కళాశాల ఎదుట రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.2023 సంవత్సరంలో కళాశాల ప్రారంభమైన సమయంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఒక ఫిజిక్స్ లెక్చరర్ మాత్రమే అందుబాటులో ఉన్నారని విద్యార్థులు తెలిపారు. 2024 సంవత్సరంలో జువాలజీ, తెలుగు, ఎకనామిక్స్ విభాగాలకు సంబంధించి సిబ్బందిని నియమించారని పేర్కొన్నారు.2025–26 విద్యా సంవత్సరానికి కళాశాలలో పూర్తి స్థాయిలో బోధనా సిబ్బందిని నియమించినప్పటికీ, ప్రస్తుతం సివిక్స్ సబ్జెక్టుకు అధ్యాపకుడు లేకపోవడంతో తమ చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కళాశాలలో సుమారు పది మంది బోధనా సిబ్బంది ఉన్నప్పటికీ, సివిక్స్ అధ్యాపకుడు లేకపోవడం వల్ల ఆ సబ్జెక్టు చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే సివిక్స్ అధ్యాపకుడిని నియమించి తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై విద్యాశాఖ ఉన్నతాధికారులకు కూడా వినతిపత్రం అందజేస్తామని విద్యార్థులు తెలిపారు. తమ డిమాండ్‌ను అధికారులు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## నేడే బిఆర్ఎస్ రణభేరి ర్యాలీ

- వేలాదిగా తరలిరండి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర



**వేంసూరు సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలుకు బాకీ పడిదంటూ ఊరు ఊరున గ్రామ గ్రామాన బాకీ కార్డులు బి ఆర్ ఎస్ పంచిపెట్టారు అందులో భాగంగా నేడే వేంసూరు లో భారీ రణ భేరి ర్యాలీ నిర్వహించటం జరుగుతుంది అంటూ కార్యకర్తలకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర పిలుపునిచ్చారు ఏ విధంగా ర్యాలీ నిర్వహించాలి అని వేంసూరు నాయకులకు సోమవారం దిశనిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నాయకులకు ముఖ్య నాయకులతో సండ్ర మాట్లాడారు సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని మండలాలలో ర్యాలీ చాలా విజయవంతైంది కాబట్టి వేంసూర్ మండలం కూడా దీని విజయవంతం చేయడానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని నాయకులకు దిశ నిర్దేశం చేస్తూ సోమవారం ముఖ్య నాయుకులతో సమావేశం ఏర్పాటు చేశారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుసూదన్ సభ్యత్వం రద్దు చేయాలి

- కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌పై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను అవమానించడమేనని అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా ఉన్న స్పీకర్ పదవిని ప్రతి ప్రజాప్రతినిధి గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన శిక్షణ ఇదేనా? అని మాదాసు ఉపేందర్ ప్రశ్నించారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న తాతా మధుసూదన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమాజం హర్షించదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అనుచిత భాషకు బ్రాండ్ అంబాసిడర్‌గా తాతా మధుసూదన్ వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ, ఆయన శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తాతా మధుసూదన్ వ్యాఖ్యలు దళిత సమాజాన్ని కూడా తీవ్రంగా బాధించాయని మాదాసు. ఉపేందర్ అన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరిని అవలంబించిందని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పదవుల గౌరవం దెబ్బతింటుందని, తాతా మధుసూదన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఆధ్వర్యంలో ఘనంగా మెడికల్ క్యాంప్


- **ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు అధ్యక్షులు మారేమల్ల రామకృష్ణ**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మారేమల్ల రామకృష్ణ నేతృత్వంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్‌కు హాజరైన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి,ఆరోగ్య పరిస్థితిపై వైద్య సిబ్బంది సూచనలు, సలహాలు అందించారు. ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, అవసరమైన వారికి వైద్యపరమైన సూచనలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ సెక్రటరీ సుగ్గల శ్రీహరి, ట్రెజరర్ కురువెళ్ల గోపాలకృష్ణమూర్తి, నల్ల భాన, వల్లాల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వి ఎన్ డైమండ్ కేసీజీఫ్ శ్రేయోభిలాషి, వాసవి ధాత కడవెండి శ్రీనివాస్ (ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ ), వి ఎన్ గోల్డెన్ కేసీజీఫ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గెల్ల కృష్ణవేణి, వి ఎన్ గోల్డెన్ కేసీజీఫ్ వాసవి ధాత గుమ్మడవెల్లి శ్రీనివాస్, వి ఎన్ సిల్వర్ కేసీజీఫ్ గోళ్ల రాధాకృష్ణమూర్తి, మాశెట్టి వరప్రసాద్, కొదుమూరు జగన్నాథం, రాయ ల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఆర్ సి దాస శ్రీనివాస్, ఆర్ ఎస్ బోర్ల పుల్లారావు, ఎర్రం రామకృష్ణ, జడ సి మోహన్ దాస్,మోహన రావు,విశ్వనాధం,బిక్సామయ్య,పూజారి శ్రీనివాస్, రామకృష్ణ మహిళలు,వాసవి క్లబ్ సభ్యులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందరి సహకారంతో మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించామని, భవిష్యత్‌లో కూడా ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

- **నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్**



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించారని తాతా మధుపై చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం మంచి పద్ధతి కాదు.స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు. రాజ్యాంగ వ్యవస్థను,శాసనసభ గౌరవాన్ని అవమానించడమే. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉంది.స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. ఆయనను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలి.తన పార్టీకి చెందిన ఎమ్మెల్సీ రాజ్యాంగ పదవిని అవమానించేలా మాట్లాడినా కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి.శాసనసభ, స్పీకర్ పదవి పట్ల కనీస గౌరవం లేని విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాలన్నారు.

# ప్రజాస్వామ్యానికి కాపాడండి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు చేసి న అనుచిత వ్యాఖ్యలను ఖమ్మం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ హడాహాక్ కమిటీ సభ్యులు వడ్డెం. విజయ్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న ఒక ఉన్నత నాయకుడిని ఉద్దేశించి ఇలాంటి అహంకారపూరితమైన,బాధ్యతారాహిత్యమైన మాటలు మాట్లాడటం తాతా మధుసూదన్ రావు అపరిపక్వతకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతమైన స్పీకర్ స్థానానికి ఒక గౌరవం ఉందని, ఆ గౌరవాన్ని మంటగలిపేలా వ్యవహరించడం శోచనీయమని విమర్శించారు. దళిత వర్గాని కి చెందిన నాయకుడు ఉన్నత స్థానంలో ఉండటాన్ని ఓర్వలేకనే ఇలాంటి చౌకబారు విమర్శలకు దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం టీడీపీ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తాతా మధుసూదన్ రావు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని,స్పీకర్ గడ్డం ప్రసాద్ కి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని వడ్డెం.విజయ్ డిమాండ్ చేశారు.భవిష్యత్తులో రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులపై గానీ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతమైతే ప్రజల పక్షాన తగిన బుద్ధి చెబుతామని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

# స్పీకర్‌పై వ్యాఖ్యల దుమారం.. తాతా మధుపై కాంగ్రెస్ భగ్గుమంది!

- **తాత మధు దిష్టిబొమ్మ దహనం.. క్షమాపణ చెప్పాలని కొప్పుల అశోక్ డిమాండ్**

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 07** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్న వ్యాఖ్యలు తిరుమలాయపాలెం మండలంలో రాజకీయ వేడిని పెంచాయి. వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ పదవి సాధారణ రాజకీయ పదవి కాదని, రాజ్యాంగబద్ధమైన బాధ్యతతో కూడుకున్నదని అన్నారు. ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యాఖ్యలు చేసే విషయంలో రాజకీయ నాయకులు సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కొప్పుల అశోక్ మాట్లాడుతూ, రాజకీయ భేదాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని దెబ్బతీసే స్థాయిలో విమర్శలు ఉండకూడదన్నారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను తాతా మధు వెంటనే ఉపసంహరించుకోవాలని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన పదవులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. "రాజకీయ విమర్శలకు కాంగ్రెస్ భయపడదు.. కానీ రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను మాత్రం సహించేది లేదు" అని అశోక్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తాతా మధుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో మండల కేంద్రంలో కొంతసేపు రాజకీయ వాతావరణం వేడెక్కింది.ఈ కార్యక్రమంలో సామ శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నం రాజశేఖర్, పోట్ల కిరణ్, చుంచు కోటయ్య, పత్తి నాగేశ్వరరావు, బత్తుల రవికుమార్, గోళ్ల లింగయ్య, వరిగడ్డి సాగర్, బైరా మహేష్, చందవత్ రాజు, కొండ బాలకిషన్‌రావు, జాల కిరణ్, సర్పంచులు గుమ్మడి దేవబిక్షం, మోర అనిల్‌రెడ్డి, వీరదాసు వినోద్, ధరావత్ సుజాత నరసింహారావు, ఉపసర్పంచ్ బోడ విజయ చంద్రు, గద్దల సుధాకర్, ఉడుగు ఉపేందర్, అన్నపర్తి రవి, నునావత్ సమ్మక్క, మాజీ సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య, షేక్ షకీల్ పాషా, గండు చంద్రయ్య, నిమ్మల వెంకన్న, వీరెల్లి రమేష్, ఓర వెంకటేశ్వర్లు, పల్లె మల్లయ్య, అంగిరేకుల సతీష్, షేక్ కరీం, అజ్మీర బాలాజీ, బానోత్ అనిల్, చామకూరి శ్రీనివాస్, రామిండ్ల వెంకన్న, మాగీ బాలకృష్ణ, పప్పుల తిరపయ్య, మద్ది వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్‌మీరా, ధరావత్ సైదా, రామవత్ కైక, గుగులోత్ వెంకన్న, ధరావత్ నాణ్య తదితరులు పాల్గొన్నారు.



# అడ్డుకుంటారా..? ఇదేనా ప్రజాస్వామ్యం..!

- **బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ఆంక్షలకు నిరసనగా రోడ్డెక్కిన బీఆర్ఎస్ శ్రేణులు**



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 7 :** అసెంబ్లీ వేదికగా ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఆందోళనకు దిగారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షుడు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు.కేటీఆర్, హరీష్‌రావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ పరిసరాల్లో అడ్డుకోవడం, నిర్బంధించడాన్ని నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చారు. ఖమ్మం–వరంగల్ జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆందోళనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు తమ నిరసనను వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడంతో జాతీయ రహదారిపై కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### ప్రతిపక్ష గొంతు నొక్కే ప్రయత్నం అంటూ ఆగ్రహం

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న మాట్లాడుతూ ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సమంజసం కాదని అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడం, నిర్బంధించడం ద్వారా ప్రతిపక్ష స్వరాన్ని బలహీనపర్చాలని ప్రభుత్వం చూస్తోందని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ఆపేది లేదని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజల తరపున తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ ఆందోళనలో మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్, గోల్‌తండా ఉప సర్పంచ్ షేక్ చందు, సుద్దవాగుతండా సర్పంచ్ బానోత్ రవి, కొవ్వూరి సందీప్ రెడ్డి, మోటపోతుల శ్రీనివాస్, మాది వెంకన్న, కొండేం పరమేష్, పోలే పొంగు వెంకటేశ్వర్లు, గంట కృష్ణ, అశోక్, మధు, రాగం నాగేశ్వరరావు, కొప్పుల శ్రీనివాసరావు, కొలిచలం శ్రీనివాస్, జక్కుల యాదగిరి, గుజ్జ రామకృష్ణ, రంగాపురం బాలకృష్ణ, బొల్లి కొండ రమేష్, గంగరబోయిన లక్ష్మయ్య, వనవాసం వెంకట్‌రెడ్డి, మెట్టు వెంకటేశ్వర్లు, వశపొంగు మల్లయ్య, పాల్వాయి నరేష్, ఎస్కే పాషా, భూక్య బిక్క, భానోత్ లక్ష్మణ్, బానోతు హుస్సేన్, దేవా, గుగులోత్ బద్రు, బానోత్ రమేష్, బోడ జగదీష్, ఉన్నం వెంకటేశ్వర్లు, వేల్పుల సైదులు, మెట్టు యాకయ్య, బొడ్డు తిరుమలేష్, శంకరబోయిన ఎల్లయ్య, కేస యాదగిరి, లెనిన్ పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులకు ఆహ్వానం



**మధిర, ప్రజా జ్యోతి** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి "గణిత శాస్త్రం" లో అతిథి అధ్యాపక నియామకానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.రవీంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో నేటి నుండి 9 వ తారీఖు బుధవారం సాయంత్రం 4గంటలలోపు తమ దరఖాస్తులు కళాశాలలో అందజేయాలని వివరించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు పీజీ లో 50% శాతం, ఇతర అభ్యర్థులకు పీజీ లో 55%శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. పీహెచ్డి, నెట్, సెట్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, బోధన అనుభవానికి వెయిటేజ్ ఇస్తామని వివరించారు. ఈనెల 11 న ఖమ్మం ఐడి కాలేజ్ అయిన ఎస్ఆర్&బిజిఎన్నార్ లో ఉదయం పది గంటల నుండి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 9440257256, 9441786508, 9553359879, 9177734879 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## 8,9 వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు స్థల పరిశీలన



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 8, 9వ వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించి సోమవారం స్థల పరిశీలన చేపట్టారు. గౌరవ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పరిశీలన జరిగింది.మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ప్రతిపాదించిన అభివృద్ధి పనుల్లో భాగంగా 8,9వ వార్డులోని స్మశానవాటికను పరిశీలించారు. స్మశానవాటికకు విద్యుత్ సౌకర్యం, నీటి వసతి, సీసీ రోడ్డు నిర్మాణం, సరిహద్దుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలపై పరిశీలన చేశారు.అదేవిధంగా 8వ వార్డులోని ఇందిరమ్మ ఫేజ్–1 కాలనీలో ప్రభుత్వ స్థలంలో పార్కు నిర్మాణం చేపట్టేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందుకూరి వెంకటనారాయణ, వార్డు నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- **6 గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలి**
- **మాజీ జడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్**



**కల్లూరు, సెప్టెంబర్ 07 :** ప్రజా జ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 1000 రోజులు పూర్తివుతున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలల్లో చాలావరకు అమలు కాలేదని మాజీ జెడ్పిటిసి సభ్యులు బీఆర్ఎస్ నాయకులు కట్ట అజయ్ కుమార్ విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపుతో సోమవారం కల్లూరు మండల టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్ట అజయ్ కుమార్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు 13 డిక్లరేషన్లు 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ధాన్యం కొనుగోళ్లు పంటలకు గిట్టుబాటు ధర అర్హులైన వారికి పెన్షన్లు మహిళలకు తులం బంగారం విద్యార్థులకు స్కూటీలు తదితర హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న యూరియా యాప్ను తొలగించి అవసరమైన సమయంలో సులభంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో సాధించిన అభివృద్ధి అమలు చేసిన హామీలు పెండింగ్లో ఉన్న హామీలపై ప్రజలకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు హామీల అమలుపై ప్రతి ఇంటింటికి ప్లకార్డుల ద్వారా ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర కౌన్సిలర్లు డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, ఇస్మాయిల్, రమేష్, ఇంతియాజ్, మేకల కృష్ణ, కొర్ర కొప్పు ప్రసాద్, కాటమనేని వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్లు, సర్వనేని పెద్ద అంజయ్య,, బోబోలు లక్ష్మణ రావు, షేక్ కమ్లి, కృష్ణ, కళ్యాణ్ కిషోర్, పుసులూరి శ్రీనివాసరావు, దేవా భక్తుని వీరరాఘవ చౌదరి, బలిజిశెట్టి గోపాల్, సిహెచ్ కిరణ్ ,అంజి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ పథకం ద్వారా అందించిన పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

- **అపరాలలో మిషన్ ఫర్ ఆత్మనిర్బరత పథకంలో అందించిన పెసర పంట పరిశీలన**
- **మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి**





**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి**

కుసుమంచి మండలంలోని తురక గూడెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అందించిన పత్తి విత్తనాల పంటలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సోమవారం పరిశీలించారు.కపాస్ కిసాన్ పథకం ద్వారా 100 శాతం రాయితీపై పత్తి విత్తనాలు పొందిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను ఆమె సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నియంత్రణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. పురుగుల ఉధృతి, పంట దశను బట్టి వ్యవసాయ శాఖ సూచించిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని తెలిపారు.అనంతరం అదే గ్రామానికి చెందిన రైతు గణపారపు మల్సూర్ అపరాలలో ఆత్మ నిర్బరతా మిషన్ పథకం ద్వారా సబ్సిడీపై పొందిన పెసర విత్తనాలతో సాగు చేసిన పెసర పంటను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. కోత పూర్తి అయినందున రైతుతో, పెసర గింజల నాణ్యత, పంట దిగుబడి తదితర అంశాలపై చర్చించారు. పెసర పంట దిగుబడి సంతృప్తికరంగా ఉందని రైతు తెలిపారు.ఈ కార్యక్రమంలో తురకగూడెం గ్రామ సర్పంచ్ బుర్ర కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి జానీ బాబాతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై తాత మధు సుధన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

- **కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందుకూరి వెంకట నారాయణ**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎదులాపురం మున్సిపాలిటీ 9వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌పై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను అవమానించడమేనని అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా ఉన్న స్పీకర్ పదవిని ప్రతి ప్రజాప్రతినిధి గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన శిక్షణ ఇదేనా? అని కందుకూరి వెంకటనారాయణ ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న తాతా మధుసూదన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమాజం హర్షించదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అనుచిత భాషకు బ్రాండ్ అంబాసిడర్‌గా తాతా మధుసూదన్ వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ, ఆయన శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తాతా మధుసూదన్ వ్యాఖ్యలు దళిత సమాజాన్ని కూడా తీవ్రంగా బాధించాయని వెంకటనారాయణ అన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరిని అవలంబించిందని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పదవుల గౌరవం దెబ్బతింటుందని, తాతా మధుసూదన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)



అర్జీలను స్వీకరించారు.మధిర మండలం నిధానపురం గ్రామానికి చెందిన ఏ. నాగిరెడ్డి తమ పిల్లలకు షుగర్, కిడ్నీ వ్యాధి సమస్యలు ఉన్నాయని, దీనికి అవసరమైన మందులు సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం,కూసుమంచి మండలానికి చెందిన రైతులు తమకు ఆన్ లైన్ విధానం రద్దు చేసి ఎరువులు సరఫరా చేయాలని, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులు నింపాలని, మార్క్ ఫెడ్ ద్వారా పెసర పంట కొనుగోలు నిమిత్తం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంటనే రాజీనామా చేయాలి

- **స్పీకర్ గడ్డం ప్రసాద్ పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకట్ రెడ్డి**



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి**

తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకట రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటైన శాసనసభ స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని ఆయన అన్నారు. ఒక దళిత బిడ్డ శాసనసభ స్పీకర్‌గా ఎదగడం వెనుక రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయని పేర్కొన్నారు.దళితుల పట్ల అవమానకరంగా, అనుచితంగా మాట్లాడే హక్కు ఏ రాజ్యాంగం ఇచ్చింది? ప్రజా జీవితంలో ఉన్న నాయకులు ఇలాంటి భాషను ఉపయోగించడం సమాజానికి ఏ సందేశం ఇస్తుంది?" అని బజ్జూరి వెంకట రెడ్డి ప్రశ్నించారు.అంతేకాకుండా తాతా మధుసూదన్ మీరు ఎమ్మెల్సీగా ఎన్నికై ఈ స్థాయికి రావడానికి కూడా ఇదే ప్రజాస్వామ్య వ్యవస్థ, ఇదే రాజ్యాంగం కారణం. దళితులు సహా అణగారిన వర్గాల హక్కులను, ఆత్మగౌరవాన్ని కాపాడే రాజ్యాంగ విలువలను గుర్తుంచుకోవాలి" అని హితవు పలికారు.దళిత సమాజాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఏ విధంగానూ సమర్థనీయం కాదని, ఇలాంటి వ్యాఖ్యలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పడంతో పాటు, తన ఎమ్మెల్సీ పదవికి తాతా మధుసూదన్ తక్షణమే రాజీనామా చేయాలని బజ్జూరి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఇకపై సహించేది లేదని, సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలనిఆయన స్పష్టం చేశారు.